నమస్తే తెలంగాణ

వరంగల్

రూరల్

వాతావరణం
గరిష్ఠం 31°
కనిష్ఠం 11°

శనివారం 06, జనవరి 2018 | ntnews.com | ntwglrl.com | పేజీలు : 16





పల్లెలకు మహర్దశ..!

- ఉపాధిహామీ కింద సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు
- జిల్లాకు రూ.7.85కోట్లు విడుదల
- మార్చి నెలాఖరులోగా పూర్తికి గడువు..
- ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న అధికారులు..

-వివరాలు 2లో

మారుమూల పల్లెలకు మహర్దశ పట్టనుంది.. బురద రహదారుల నుంచి పల్లెవాసులకు ఉపశమనం లభించనుంది. ఉపాధిహామీ నిధులతో సీసీ రహదారుల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. గతంలో మాదిరిగా మమ అనిపించకుండా పదికాలాల పాటు మన్నికగా ఉండేలా పకడ్బందీగా చేపట్టనుంది. ఇందులో భాగంగా జిల్లాకు 2017-18ఆర్థిక సంవత్సరానికి రూ.7.85 కోట్లు మంజూరయ్యాయి. వీటికి సంబంధించిన పనుల కోసం పంచాయతీరాజ్‌శాఖ అధికారులు ప్రతిపాదనలు తయారు చేస్తున్నారు. అయితే, సీసీ రోడ్ల నిర్మాణానికి ఉపాధి పథకంలో 80శాతం, మరో 20శాతం నిధులు సీడీఎఫ్, ఎంపీ, ఎమ్మెల్యేలు కేటాయించాల్సి ఉంటుంది. అంతేకాదు, కలెక్టర్ అధ్యక్షతన నియమించిన కమిటీ పనులను పర్యవేక్షించనుంది.

-వరంగల్ రూరల్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ

ఆడపిల్ల పుడితే

అధైర్య పడొద్దు..

మేనమామ సీఎం కేసీఆర్ అండగా ఉన్నారు

- 24గంటల విద్యుత్ దేశచరిత్రలో నిలుస్తుంది
- నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు
- తెలంగాణ ప్రభుత్వ పాలనలో ప్రజల ముఖాల్లో చిరునవ్వులు
- మిషన్‌భగీరథకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు
- నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్ది
- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

వివరాలు 11లో

రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి చేపట్టిన రెండో విడత 'పల్లె ప్రగతి' కార్యక్రమం శుక్రవారం నర్సంపేట మండలం ఇటుకాలపల్లి, ముత్తోజిపేట, రాజుపేట, కమలాపురం గ్రామాల్లో కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి ప్రారంభించారు.

మరుగుదొడ్లు నిర్మించుకోకపోతే

రేషన్, పింఛన్, కరంటు బంద్



- ఖానాపురం మండలాన్ని జనవరి నెలాఖరు నాటికి ఓడీఎఫ్‌గా ప్రకటించాలి
- కలెక్టర్ ఆమ్రపాలి
- బోజేర్వు, ఖాదర్‌పేటలో విద్యుత్ సరఫరా నిలిపివేయాలని ఆదేశం
- విధుల్లో నిర్లక్ష్యం వహించిన కార్యదర్శులపై ఆగ్రహం

బండ్ల ప్రయాణానికి

భరోసా..!





- అడవిలో బండ్లబాటల నిర్మాణం
- రూ.32.2లక్షలతో దారులు సిద్ధం
- మేడారంలో మూగజీవుల రక్షణకు పశుసంవర్ధకశాఖ చర్యలు
- 10 చెక్‌పోస్టుల ఏర్పాటు.. 12 మంది డాక్టర్లు..100మంది సిబ్బంది

వివరాలు మధ్యపేజీల్లో

పల్లెలకు మహర్దశ..!



- ఉపాధిహామీ కింద సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు
- జిల్లాకు రూ.7.85 కోట్లు విడుదల
- మార్చి నెలాఖరులోగా పూర్తికి గడువు..
- ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న అధికారులు..

వరంగల్ రూరల్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ: ఉపాధి నిధుల కింద చేపట్టబోయే సీసీ రోడ్లను ఈసారి పకడ్బందీగా నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. గడువు పేరుతో హడావుడి నిర్మాణాలకు స్వస్తి చెప్పాలని నిర్ణయించింది. అధికారులతో కుమ్మక్కై కొంతమంది వ్యక్తులు రూ.లక్షల్లో కాంట్రాక్టులు దక్కించుకుని పనులను మమఅనిపించేలా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించడంతో పకడ్బందీగా సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తికావాలని నిర్ణయం తీసుకున్నది. జిల్లాకు 2017-18ఆర్థిక సంవత్సరంలో భాగంగా రూ.7.85 కోట్లు నిధులు మంజూరయ్యాయి. వీటికి సంబంధించిన పనులను గుర్తించేందుకు పంచాయతీరాజ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. గ్రామాల్లో ఎక్కడ రోడ్లు అవసరమో గుర్తించి పనులను వర్గీకరించి కాంట్రాక్టర్లకు బాధ్యతలను అప్పగించనున్నారు. మార్చిలోపు ఈ పనులన్నీ పూర్తి చేసేందుకు నడుం బిగిస్తున్నారు.

గడువు మార్చి 31వ తేదీ..

మారుమూల పల్లెలకు మహర్దశను కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద సీసీ రోడ్ల నిర్మాణాలకు నిర్ణయం తీసుకున్నది. ఇందులో భాగంగా జిల్లాలో మారుమూల పల్లెల్లోని అవసరాలను గుర్తించింది. అభివృద్ధికి నోచుకోని ఆయా గ్రామాల్లో బలహీనవర్గాల నివాసకాలనీల్లో సీసీ రోడ్లను నిర్మించనున్నారు. దీనికి ఉన్న గడువు మార్చి 31వతేదీ కావడంతో అందరిలోనూ ఆందోళన మొదలైంది. సరిగ్గా నేటికీ మూడు నెలలున్నప్పటికీ ప్రతిపాదనలు ఇంకా సిద్ధం కాలేదు. గతేడాది జిల్లాకు ఉపాధి నిధుల కింద రూ.16కోట్లు కేటాయించగా మొత్తం 440 పనులను పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. గడువులోగా పనులు పూర్తికాకపోతే ఇచ్చిన నిధులన్నీ నిబంధనల మేరకు వెనక్కి వెళ్లనున్నాయన్న నిబంధనతో ఆగమేఘాలపై పనులు జరిగాయని ఆరోపణలొచ్చాయి. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కొన్నిచోట్ల పర్యవేక్షణ కరవైంది. దీంతో నాటి కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ సంబంధిత అధికారులకు పలుమార్లు తీవ్రస్థాయిలో మందలించారు. అయితే, ఈసారి మూడు నెలల ముందు నుంచే ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న వేళా నాణ్యతా ప్రమాణాలకు తగ్గట్లుగానే పనులు పూర్తి చేస్తామని అధికారులు ధీమాగా చెబుతున్నారు.

జిల్లాకు రూ.7,85 కోట్లు విడుదల..

గ్రామాల్లో అనువుగా లేని చిన్నపాటి అంతర్గత కాలనీల్లో సీసీరోడ్ల నిర్మాణానికి జిల్లాకు నిధులు మంజూరయ్యాయి. వరంగల్ రూరల్ జిల్లాలోని పల్లెల్లో సిమెంట్‌రోడ్ల నిర్మాణానికి జాతీయ ఉపాధిహామీ పథకం నిధులు వచ్చాయి. ఈ ప్రత్యేక నిధులతో చేపట్టాల్సిన పనులు ప్రతిపాదనల తయారీలో పంచాయతీరాజ్ అధికారులు నిమగ్నమయ్యారు. జిల్లాలోని 15మండలాల్లోని 270 గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణాలకు సంబంధించి రూ.7.85 కోట్లు మంజూరయ్యాయి. ఇప్పటికే ఈ పనులను దక్కించుకునేందుకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, నేతల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. సీసీ రోడ్ల నిర్మాణానికి ఉపాధిహామీ పథకం కింద 80శాతం నిధులు విడుదల చేస్తారు. మరో 20శాతం నిధులను సీడీఎఫ్, ఎంపీ, ఎమ్మెల్యేలు కేటాయించాల్సి ఉంటుంది. ఇప్పటికే గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యేలు నిధులు కేటాయించారు. ఈ పథకం కింద నిధులు మంజూరు కావడంతో వెంటనే రోడ్డు నిర్మాణాలు ప్రారంభంచనున్నారు. ఇందులో 70శాతం కూలీల వాటా, 30శాతం సామగ్రి వాటా ఉంటుంది.

కలెక్టర్ అధ్యక్షతన కమిటీ..

ఉపాధిహామీ నిధులతో చేపట్టబోయే ఈ పనులపై పర్యవేక్షణకు జిల్లాస్థాయి కమిటీ ఏర్పడుతుంది. దీనికి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి జిల్లా కన్వీనర్‌గా ఉంటారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సభ్యులుగా కొనసాగుతారు. ఇప్పటికే నిధులు మంజూరైన వేళా స్థానిక ప్రజాప్రతినిధుల సూచనలతోనే పనులు గుర్తించాలని అధికారులు సంకల్పించారు. సర్పంచి, అధికారుల ఆమోదంతో పనులను నామినేషన్‌పై వీటిని నిర్వహించనున్నారు.

ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం..

సంపత్ కుమార్, ఈఈ, పంచాయతీరాజ్ శాఖ

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో మంజూరైన సిమెంట్‌రోడ్ల పనులకు సంబంధించిన నిధులు మంజూరయ్యాయి. వాటి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను తయారు చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో ఎక్కడెక్కడా రోడ్ల నిర్మాణాలకు అవసరం ఉందో అక్కడ సీసీ రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటాం. ఈ ఏడాది మార్చిలోపు పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

స్వచ్ఛ గ్రామాలకు సహకరించాలి

- జిల్లా పరిశ్రమల శాఖ జీఎం




మైలారం ఎస్సీ కాలనీలో అవగాహన కల్పిస్తున్న జీఎం హరిప్రసాద్

శాయంపేట, జనవరి 5: శాయంపేట మండలంలోని అన్ని గ్రామాలను స్వచ్ఛ పల్లెలుగా మార్చేందుకు ప్రజలు సహకరించాలని జిల్లా పరిశ్రమల శాఖ జీఎం, మండల ప్రత్యేకాధికారి హరిప్రసాద్ అన్నారు. మండలంలోని మైలారం, కొప్పుల గ్రామాల్లో ఓడీఎఫ్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. గ్రామాల్లో తిరుగుతూ మరుగుదొడ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మైలారం ఎస్సీకాలనీలో మరుగుదొడ్ల నిర్మాణాలపై చైతన్యం కల్పించారు. ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరిగా కట్టుకోవాలన్నారు. లేనట్లయితే కాలనీకి కరంటును కట్ చేస్తామని హెచ్చరించారు. మరుగుదొడ్లు కట్టుకున్న వారికే బిల్లులు ఇవ్వడం లేదని మమ్మల్ని కట్టుకోమంటే ఎలా అని కాలనీవాసులు అధికారులను ప్రశ్నించారు. మైలారంనకు ఇప్పటివరకు మరుగుదొడ్లకు రూ.8లక్షలు చెల్లించామన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోవాలని తప్పకుండా బిల్లులు చెల్లిస్తామని జీఎం స్పష్టం చేశారు. మొబైల్‌కు ఖర్చు చేయడంలో ఉన్న శ్రద్ధ మరుగుదొడ్డి నిర్మించుకోవడంలో ఎందుకు ఉండదన్నారు. గ్రామాలన్నీ స్వచ్ఛతతో ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, అందుకే సామాజిక బాధ్యతతో ప్రభుత్వం మరుగుదొడ్లకు ఒక్కో దానికి రూ.12వేలు స్వచ్ఛభారత్ మిషన్ కింద చెల్లిస్తున్నట్లు చెప్పారు. ప్రతీ ఇంటికి స్వచ్ఛందంగా మరుగుదొడ్డిని నిర్మించుకోవాల్సి ఉందన్నారు. వచ్చే మార్చి నాటికి జిల్లాను ఓడీఎఫ్‌గా మార్చేందుకు కృతనిశ్చయంతో పనిచేస్తున్నామన్నారు. ప్రజలంతా ముందుకొచ్చి బాధ్యతతో మరుగుదొడ్లు నిర్మించుకుంటేనే ఇది సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ సరస్వతి, క్షేత్ర సిబ్బందిఉన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

చెన్నారావుపేట: అగ్నిప్రమాదాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని నర్సంపేట ఎస్ఎఫ్‌వో సీహెచ్ రామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మగ్ధుంపురంలో సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన విద్యార్థుల ఆధ్వర్యంలో ఎస్ఎస్ఎస్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొని అగ్నిప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యల పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రమాదాల నుంచి బయటపడవచ్చని సూచించారు. అనంతరం ఎస్ఎస్ఎస్ వలంటీర్లు ప్రభుత్వ పాఠశాల ప్రహరికి సున్నవేశారు. అలాగే గ్రామంలోని నిరుపేదలకు మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి గుంతలను తీసే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో అశోక్, అధ్యాపకుడు రవికుమార్, వలంటీర్లు సాయికుమార్, రాకేష్, రాజ్‌కుమార్, పాల్గొన్నారు.




గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ




మేషం: ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. మానసికంగా కొంత ఆందోళనగా ఉంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. దూర ప్రయాణం కానీ, ఉద్యోగంలో మార్పుకానీ ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనుకూల దినం కాదు. దైవ దర్శనం చేసుకోవటం కానీ, ఆధ్యాత్మిక క్షేత్రాల్ని సందర్శించటం కానీ చేస్తారు.



వృషభం : పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఇంటి విషయాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. వాహన కొనుగోలు లేదా భూ సంబంధ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. మానసిక ఆందోళనకు, ఆవేశానికి గురికాకండి. ప్రశాంత చిత్తంతో ఉంటేనే అన్ని పనులు చేయగలుగుతారు.



మిథునం : ఈ రోజు అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా మీ వృత్తిపరంగా మంచి గుర్తింపును పొందుతారు. ఉద్యోగంలో ప్రమోషన్ లేదా ట్రాన్స్ఫర్ కొరకు ఎదురుచూస్తున్నవారికి ఈ రోజు ముఖ్యసమాచారం అందుతుంది. మిత్రులను లేదా బంధువులను కలుస్తారు. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.



కర్కాటకం : మానసికంగా కొంత అశాంతిగా ఉంటారు. పని చేయటానికి బద్ధకిస్తారు. అలాగే ముఖ్యమైన పనులు వాయిదా వేసే అవకాశముంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. అలాగే బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది. దూర ప్రయాణాల విషయంలో అనుకూలంగా ఉంటుంది. పెట్టుబడులకు అనుకూల దినం కాదు.




సింహం : ఆర్థికంగా ఈ రోజు అనుకూలిస్తుంది. మొండి బకాయిలువసూలవుతాయి. ఆర్థికాభివృద్ధిలో మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవటానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.



కన్య : బద్ధకానికి, అసూయకు చోటివ్వకండి. మీ ప్రవర్తన కారణంగా సమస్యలు వచ్చే అవకాశముంటుంది. మీరు తీసుకునే నిర్ణయాల విషయంలో కూడా జాగ్రత్త అవసరం. ఏమరుపాటుగా తీసుకునే నిర్ణయాల కారణంగా భవిష్యత్తులో ఇబ్బంది పడే అవకాశముంటుంది. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి.



తుల : మీరు ఈ రోజు ఆనందంగా గడుపుతారు. అనుకున్న పనులు నెరవేర్చుకోగలుగుతారు. అవకాశాలు అందివస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది, మానసికంగా ఉత్సాహంగా ఉంటారు. వినోద కార్యక్రమాల్లో మునిగితేలుతారు.



వృశ్చికం : మీరు ఏదైనా కొత్త పని ప్రారంభించాలనుకుంటే దానికి ఈ రోజు చాలా అనుకూలమైనది. మీరు ప్రారంభం చేసే పనుల్లో విజయం సాధిస్తారు. ఉద్యోగంలో ప్రగతి సాధిస్తారు. ఆటంకాలు తొలగి పోతాయి. చెప్పుడు మాటలను పట్టించుకోకండి.



ధనుస్సు : ఈ రోజు ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. కొత్త వ్యక్తుల కారాణంగా లేదా నూతన లావాదేవీల కారణంగా డబ్బు నష్టపోయే అవకాశముంటుంది. మీ శత్రువులమీద ఒక కన్నేసి ఉంచండి వారి కారణంగా ఆర్థికంగా నష్టపోయే అవకాశముంటుంది. పెట్టుబడులకు అనువైన రోజు కాదు.



మకరం : ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. మూత్ర సంబంధ సమస్యలు కాని, చర్మ సంబంధ ఆరోగ్య సమస్యలతో కానీ బాధ పడే అవకాశముంది. ఆర్థికంగా ఖర్చులు పెరుగుతాయి. ఇతరులతో మాట్లాడేప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. ఎక్కువ ఆవేశానికి కాని, అసహనానికి కాని లోనవకండి. పనులు వాయిదా పడినా, పట్టుదల వీడకుండా ప్రయత్నం చేయటం మంచిది.



కుంభం : మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. కుటుంబంలో సమస్యలు తగ్గుతాయి. కుటుంబంతో ఎక్కువ సమయం గడుపుతారు. ఆనందంగా ఉంటారు. కొత్త పనులు చేపట్టడానికి అనుకూల సమయం. పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.



మీనం : ఆరోగ్యం బాగుంటుంది. వినోద కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వాహనసౌఖ్యం ఉంటుంది. చిరకాల మిత్రులు కలుస్తారు. ఖర్చుల విషయంలో ఆచి, తూచి అడుగేయండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు


మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఎర్రబెల్లి

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, జనవరి 05 : మండలంలోని అన్ని గ్రామాల టీఆర్‌ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మహబూబ్‌నగర్ టీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు యాకయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన చిక్కొండ చంద్రయ్య, సాంబయ్య, సంపత్ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జినుగు అనిమిరెడ్డి, కంజెర్ల ఎల్లయ్య, కుమార్, దూడయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన కుటుంబాలను గురువారం ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామానికి చెందిన ఏసీరెడ్డి ప్రతాప్‌రెడ్డి, బూరుగు తిరుపతమ్మ, పెండ్లి కొమురమ్మ, రాయపర్తి గ్రామానికి చెందిన మహ్మద్. ఖలీద్, ఆకారపు రామయ్యచారి, సన్నూరు గ్రామానికి చెందిన కొనుకటి రామయ్యల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు ఆయన ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మునావత్ నర్సింహ్మనాయక్, మండల రైతు కమిటీ కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, నాయకులు సురేష్, జైపాల్‌రెడ్డి, ఉస్మాన్ ఉన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ముద్రించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆవిష్కరించారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు వట్నాల సత్యనారాయణ నేతృత్వంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించి సంఘ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు పున్నం అంజయ్య, నరేందర్‌రావు, సురేందర్‌రావు, రాజు పాల్గొన్నారు.

జనగామ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా అనితా రామచంద్రన్

జనగామ, నమస్తే తెలంగాణ: జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా నియమితులైన అనితా రామచంద్రన్ శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. విధుల్లో చేరిన వెంటనే కలెక్టర్ ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ తన ఛాంబర్‌కు వినతిపత్రంతో వచ్చిన ఓ వృద్ధురాలిని పిలిచి మాట్లాడారు. తొలుత జాయింట్ కలెక్టర్ ఎం వనజాదేవి, డీఆర్‌వో మాలతి, ఆర్డీవో ఏ వెంకట్‌రెడ్డి, వివిధ ప్రభుత్వశాఖల జిల్లా అధికారులు పద్మజారమణ, గట్టుమల్లు, వీరూనాయక్, డాక్టర్ అన్నప్రసన్నకుమారి, ఎంసీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, జిల్లా సబ్ రిజిస్ట్రార్ అష్ఫుద్‌అలీ కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి

చెన్నారావుపేట : మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లింగగిరి గ్రామంలో సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు గ్రామంలో ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ర్యాలీని నిర్వహించారు. అనంతరం గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో మాట్లాడుతూ.. గ్రామంలో స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ పథకం కింద 350 మరుగుదొడ్లు మంజూరవగా అందులో 156 మరుగుదొడ్లు పూర్తయ్యాయని, 128 మరుగుదొడ్లు వివిధ దశలో ఉన్నాయని 66 మంది లబ్ధిదారులు ఇప్పటి వరకు పనులను ప్రారంభించలేదన్నారు. వెంటనే లబ్ధిదారులు పనులను ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు తమ క్యాంపులో భాగంగా ప్రజలు మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా చైతన్య పర్చాలని ఆయన కోరారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు గ్రామంలోని సైడ్ డ్రైనేజీలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీప్రసన్న, జెడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి, ఎంపీపీ జక్క అశోక్, ఏపీవో జాకబ్, ఏపీఎం ఈశ్వరయ్య, ఈసీ కిశోర్‌కుమార్, కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ బొమ్మినపల్లి గణేశ్, ఉపసర్పంచ్ మల్లం సాగర్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పెండెం రాజేశ్, అధ్యాపకులు నిజామొద్దీన్, రాంమోహన్‌చారీ, గౌతమ్, చందు పాల్గొన్నారు.


ఎన్‌ఎస్‌ఎస్ ర్యాలీలో మాట్లాడుతున్న డీఆర్డీవో శేఖర్‌రెడ్డి

వెటరన్ క్రీడల్లో సత్తా చాటిన అబ్దుల్


ఎమ్మెల్యే ఓదెలు చేత పతకం అందుకుంటున్న అబ్దుల్

రాయపర్తి, జనవరి 05 : మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన మహ్మద్ అబ్దుల్ మంచిర్యాల జిల్లాలో జరిగిన 4వ రాష్ట్ర స్థాయి వెటరన్ క్రీడా పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చారు. రెండు రోజులుగా రామకృష్ణాపూర్‌లో జరిగిన వెటరన్ (40 ఏళ్ల విభాగం) 1500 మీటర్ల రన్నింగ్ విభాగంలో పాల్గొన్న ఆయన అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ద్వితీయ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నల్లాల ఓదెలు చేతుల మీదుగా ఆయన బహుమతులు, వెండి పతకం అందుకున్నట్లు స్థానిక విలేకరులకు శుక్రవారం తెలిపారు. రాష్ట్రస్థాయిలో బహుమతులు అందుకున్న తమను జాతీయ పోటీలకు ఎంపిక చేసినట్లు వివరించారు.

మండల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

సర్పంచ్ బిల్లా సరోజినీదేవి

దామెర :మండల కేంద్రం అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని సర్పంచ్ బిల్ల సరోజినీదేవి అన్నారు. శుక్రవారం గ్రామాభివృద్ధిపై స్థానిక టీఆర్‌ఎస్ నాయకులు, స్థానికులతో కలిసి ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాలుగేళ్ల వ్యవధిలో మిషన్ కాకతీయ కింద గద్దె చెరువును రూ.34లక్షలతో అభివృద్ధి చేశామని, ఈజీఎస్ కింద రూ.28 లక్షలు, ఎస్సీకార్పొరేషన్ కింద కాలనీలో రూ.9లక్షలతో సీసీ రోడ్లు వేసినట్లు తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.3.50 లక్షలు, వాటర్‌ట్యాంక్, ఓహెచ్ ఆర్‌ట్యాంకుల కోసం 5.20 లక్షలతో నిర్మించి తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. తాగునీటికోసం గ్రామంలోని బావులను రూ.3.20 లక్షలతో పూడికతీసి నీటిని అందించినట్లు సర్పంచ్ వివరించారు. శ్మశానవాటిక నిర్మాణానికి ప్రభుత్వం రూ.10.30 లక్షలు విడుదల చేసిందన్నారు. మహిళాసమాఖ్య భవనానికి రూ.20 లక్షలు, అదేవిధంగా మండల కేంద్రాన్ని దృష్టిలో పెట్టుకుని 1.10 కోట్లు 2017-18 సంవత్సరానికి కేటాయించినట్లు తెలిపారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుంచి బడుగు, బలహీనవర్గాలకు అనేక సంక్షేమ పథకాలను వర్తింపజేసిందన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో గ్రామం అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు రమణారెడ్డి, ఉపసర్పంచ్ రావుల స్వామి, వార్డు సభ్యులు వెంకటేశ్వర్లు, దామెర రవీందర్, వేల్పుల శ్రీనివాస్, కృష్ణ, వినోద్‌కుమార్, సంపత్, ప్రమీల, కొమ్మాలు, రాయకొమురు, నాయకులు అనిల్‌రెడ్డి, దామెర కృష్ణ, భిక్షపతి, లింగమూర్తి పాల్గొన్నారు.


సీసీ రోడ్లను పరిశీలిస్తున్న నాయకులు



స్వచ్ఛ సర్వేక్షణ్ డాక్యుమెంటేషన్ పూర్తి

పరకాల, నమస్తే తెలంగాణ : పరకాల నగరపంచాయతీ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షణ్-2018 డాక్యుమెంటేషన్ పూర్తయినట్లు నగరపంచాయతీ కమిషనర్ ఇనపంపల్లి జోనా, స్వచ్ఛభారత్ అధికారి గంజి వెంకటరెడ్డి శుక్రవారం తెలిపారు. నగరపంచాయతీ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణ, పారిశుధ్యం, తాగునీటి సరఫరా తదితర కీలక అంశాలపై పూర్తిస్థాయి డాక్యుమెంటేషన్ సిద్ధపరిచామన్నారు. ప్రతీ ఇంటి నుంచి వెలువడే చెత్తను సిబ్బంది సేకరించే విధానం తీరుతెన్నులను ఈ డాక్యుమెంటేషన్‌లో పొందుపరుస్తున్నట్లు చెప్పారు.

నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

నగరపంచాయతీ పరిధిలో రానున్న వేసవిలో నీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ జోనా చెప్పారు. విద్యుత్ శాఖ, నీటిపారుదల శాఖ, నగరపంచాయతీల ఆధ్వర్యంలో చలివాగు పరివాహక ప్రాంతం చుట్టూ యాసంగి పంటలు సాగుకాకుండా, అక్రమ మోటర్లను బిగించకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాగునీటిని వ్యవసాయానికి ఉపయోగించకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈ మేరకు శుక్రవారం చలివాగు చెక్‌డ్యాంను పరిశీలించినట్లు తెలిపారు. పరకాల, రేగొండ, శాయంపేట మండలాలను కలుపుతూ ప్రవహించే చలివాగు పరివాహక ప్రాంతంలో నీటిని తోడకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ, నీటిపారుదల శాఖలకు లేఖలు రాసినట్లు చెప్పారు.

రాయపర్తి జీపీని సందర్శించిన డీపీవో

రాయపర్తి జనవరి 05 : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయాన్ని గురువారం జిల్లా పంచాయతీ అధికారి ఆర్ శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. పన్నుల వివరాలను సర్పంచ్ ఎండీ. ఉస్మాన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ రాంచంద్రయ్య ఉన్నారు.


మాట్లాడుతున్న డీపీవో శ్రీనివాస్‌రెడ్డి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆమ్రపాలి

అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

పరకాల, నమస్తే తెలంగాణ : తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను శుక్రవారం వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల కలెక్టర్ ఆమ్రపాలి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్, డీడీఏ ఎఫ్‌టీసీ శివప్రసాద్, రూరల్, అర్బన్ జిల్లాల అసోసియేషన్ అధ్యక్షులు నర్సింగం, శ్రీనివాస్, నాయకులు రజిత, నగేశ్, నాగరాజు, దయాకర్, భాస్కర్, శ్రీనివాస్, వాజిద్, ఐలయ్య, చేరాలు, హరిప్రసాద్ పాల్గొన్నారు.


టీపీయూఎస్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న డీఈవో నారాయణరెడ్డి

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

చెన్నారావుపేట : టీపీయూఎస్ క్యాలెండర్లను డీఈవో నారాయణరెడ్డి శుక్రవారం విద్యాశాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు బత్తిని వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు బద్దం సుదర్శన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి ఏవీఆర్ చార్యులు, జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నాల వాసుదేవ్‌యాదవ్, మహిళా కార్యదర్శి మమత, రాష్ట్ర సాంస్కృతిక విభాగ కోకన్వీనర్ రవికుమార్, జిల్లా , మండల బాధ్యులు పాల్గొన్నారు.

నర్సంపేట

ntnews.com ntwglrl.com

డ్రమ్ సీడర్ పద్ధతితో అధిక ప్రయోజనాలు

వ్యవసాధికారి చిలువేరు దయాకర్



డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి నాటు వేయిస్తున్న వ్యవసాయాధికారులు

దుగ్గొండి, జనవరి 05 : యాసంగిలో రైతులు డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి విత్తనాలను నాటినట్లైతే తక్కువ పెట్టుబడితో అధిక ప్రయోజనం పొందవచ్చని దుగ్గొండి వ్యవసాధికారి చిలువేరు దయాకర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ముద్దునూరు గ్రామశివారులోని పోలారం గ్రామానికి చెందిన రైతు పూరెల్లా మల్లయ్యకు చెందిన పొలంలో వ్యవసాధికారులు రైతులతో కలిసి డ్రమ్ సీడర్‌తో నేరుగా వరి విత్తనాలను నాటే పద్ధతిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రమ్ సీడర్ పద్ధతితో కలిగే లాభాలను వివరించారు. డ్రమ్ సీడర్ పద్ధతిలో నీటి వినియోగం తగ్గుతుందని, వరిపంట సమంగా పెరగటంతో పాటు ఒకేసారి కోతకు వస్తుందని వివరించారు. వరినారు పోయడంలో ఆలస్యమైనా రైతులు డ్రమ్ సీడర్ పద్ధతిని వినియోగించినట్లైతే త్వరగా కోతకు వస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు మైస కిశోర్‌కుమార్, ఉర్మిళ, విశ్వశాంతి, మధు, రైతులు పాల్గొన్నారు.



మహిళా కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దొంతి

మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలి

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

దుగ్గొండి, జనవరి 05 : పొదుపును అలవర్చుకుని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మద్దునూరు గ్రామ శివారులోని గుడ్డేలుగులపల్లి గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.5లక్షలు మహిళా కమ్యునిటీ హాల్ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఆర్థికాభివృద్ధి సాధించేందకు వ్యవసాయ అనుబంధ రంగాలను ఎంచుకోవాలని సూచించారు. ఇళ్లలో ఆవులను, గేదెలను, కోళ్ల పెంపకం చేపట్టినట్లైతే అదనపు ఆదాయాన్ని సమకూరుతుందని అన్నారు. మహిళా సమాఖ్యల ద్వారా రుణాలు పొంది మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించేందుకు బ్యాంక్ రుణాలు ఇవ్వాలని అధికారులను ఆదేశిస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఊరటి మహిపాల్‌రెడ్డి, ఏపీఎం గుజ్జుల రాజ్‌కుమార్, వీవో అధ్యక్షురాలు లలిత వార్డు సభ్యులు, నాయకులు మురళీధర్, శ్రీనివాస్‌రెడ్డి, మురళీధర్, కమలాకర్ కార్తీక్, రాజు, సాంభయ్య, రవి, రామన్న, చిరంజీవి పాల్గొన్నారు.

'పల్లె ప్రగతిని విజయవంతం చేయాలి'

చెన్నారావుపేట, జనవరి 05 : పల్లెప్రగతిని విజయవంతం చేయాలని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కంది కృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడా రు. నేడు శనివారం రాత్రి చెన్నారావుపేటలో సివిల్ సప్లయ్ కార్పొరేషన్ ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి పల్లెనిద్ర చేస్తారని, 7న ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చెన్నారావుపేట, పాతమగ్ధుంపురం, అక్కల్‌చెడ, తిమ్మరాయిన్‌పహాడ్ గ్రామాలలో పల్లెప్రగతి కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జాగృతి జిల్లా ఉపాధ్యాక్షుడు కొండవీటి ప్రదీప్‌కుమార్, ఎంపీటీసీ మాదాసి కుమారస్వామి, సర్పంచ్ హంస, మండల ఉపాధ్యాక్షుడు కు మారస్వామి, శ్రీనివాస్, మహ్మద్ రఫి, నరేందర్, సాం బయ్య, వీరయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు బదావత్ వీ రు, రాజు, మల్లయ్య, నాయకులు ఇన్నయ్య, శ్రీనివా స్, జాగృతి యూత్ మండల అధ్యక్షుడు ఇస్లావత్ భద్రునాయక్, నర్మెట్ట సాంబయ్య పాల్గొన్నారు.



ముగ్గులపోటీల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

12న సంక్రాంతి ముగ్గుల పోటీలు

నర్సంపేట,నమస్తేతెలంగాణ: తెలుగు సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి ముగ్గులని నర్సంపేట నగర పంచాయతీ కమిషనర్ మల్లిఖార్జునస్వామి అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణ పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గులపోటీల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల12న నర్సంపేటలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నగర పంచాయతీ పరిధిలోని మహిళలందరికీ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతి ఉంటుందని తెలిపారు. 12 సంవత్సరాలకు పైబడిన వారు పో టీల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షురాలు వెలుదండి స్వరూప, ప్రధాన కార్యదర్శి కోదాటి అనీత, కోశాధికారి కూచన సరస్వతి, కౌన్సిలర్ వరలక్ష్మి, పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు రుద్ర ఓంప్రకాశ్, ప్రధాన కార్యదర్శి కూచన శ్రీనివాసరావు, కోశాధికారి బంక రవీందర్, సరోజన,రమాదేవి పావని పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణ అధ్యక్షుడిగా రాజు

నర్సంపేట,నమస్తేతెలంగాణ : వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షుడిగా కామిశెట్టి రాజును నియమించారు. ఈ మేరకు శుక్రవారం నియామక పత్రాన్ని వరంగల్ రూరల్ జిల్లా సీఆర్‌పీవో అధ్యక్షుడు గోకా రామస్వామి అందించారు. వినియోగదారుల హక్కులకు భంగం వాటిల్లకుండా సంరక్షించాలని ఆయన కోరారు.

'పన్నులు సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలి'

దుగ్గొండి, జనవరి 05 : గ్రామ ప్రజలు ఇంటి పన్నులను సకాలంలో చెల్లించి గామాభివృద్ధికి సహకరించాలని చలపర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోశ్ కోరారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో 100 శాతం ఇంటి పన్నులు వసూల్ చేయాలనే లక్ష్యంగా గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజా ప్రతినిధుల సహకారంతో ఇంటి పన్నులు వసూల్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని చలపర్తి, రేఖంపల్లి, శివాజీనగర్ గ్రామాల్లో జీపీ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు కలిసి పన్ను వసూళ్లను చేపట్టారు. కార్యక్రమంలో ఆయా గ్రామల సర్పంచులు నల్ల రంగారెడ్డి, మంద లక్ష్మి, ఉపసర్పంచ్ లింగంపల్లి ఉమారవీందర్, గొడిశాల లింగన్న, కృష్ణ, వెంకటేశ్వర్లు, కారోబార్ రాజు పాల్గొన్నారు.

చైల్డ్‌లైన్ సేవలపై అవగాహన

నర్సంపేట, నమస్తేతెలంగాణ : నర్సంపేటలో చైల్డ్‌లైన్ 1098 సేవలపై వాకర్స్‌కు అవగాహన కల్పించారు. శుక్రవారం నర్సంపేటలోని మినీ స్టేడియం లో వలంటీర్ బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ బాలల సహాయవాణి 1098 అందరూ ఉపయోగించుకోవాలని కోరా రు. అనాథ బాలలు, నిరాధరణకు గురైన, నిస్సాహాయ స్థితిలో ఉన్నవారు, భిక్షాటన, పారిపోయి వచ్చిన బాలలు, బాలకార్మికులు ఎవరైనా ఉంటే సమాచారం అం దించాలని కోరారు. కార్యక్రమంలో కిషన్, అనిల్, వం శి, ప్రవీణ్, దస్రూ, చరణ్, నాగేంద్రబాబు, కార్తీక్, రాజిరేడ్డి, జయప్రకాశ్, సందీప్, అయోధ్య పాల్గొన్నారు.

11కేవీ విద్యుత్‌లైన్‌తో ఇబ్బందులు

సమస్యను పరిష్కరించాలని అధికారులకు వినతి



ఎల్టీలైన్ తీగెలను పరిశీలిస్తున్న విద్యుత్ అధికారులు

నర్సంపేట,నమస్తేతెలంగాణ: నర్సంపేటలోని 17 వ వార్డులో ఇళ్ల పై నుంచి విద్యుత్ 11 కేవీ, ఎల్టీలైన్ వెళ్లడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు టీఆర్‌ఎస్ నాయకుడు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందిస్తూ లైన్లు తొలగించేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. దీంతో ఎన్పీడీసీఎల్ ఏఈ శ్రీనివాస్‌తో కలిసి లైన్లను పరిశీలించారు. విద్యుత్ లైన్లు ఇళ్లపై ఉండడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారని వాటిని వెంటనే తొలగించాలని డాక్టర్ విద్యాసాగర్‌రెడడి ఏఈ ని కోరారు. దీనికి స్పందిస్తూ లైన్లను తక్షణమే తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

'ఈ-పాస్' పనితీరు పరిశీలన ఏవో

నెక్కొండ, జనవరి 05 : మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లోని ఈ-పాస్ యంత్రాల పనితీరు మండల వ్యవసాయాధికారి అడిదెల సంపత్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎరువుల దుకాణాల యజమాను లు తప్పనిసరిగా ఎరువులు, విత్తనాలను ఈ-పాస్ యంత్రాల ద్వారానే విక్రయించాలని అన్నారు. నిబంధనలు పాటించని వారి దుకాణాల లైసెన్స్‌లను రద్దుచేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారులు రంజిత్‌కుమార్, వినేకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న ఏవో

టీయూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నర్సంపేట రూరల్ : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం టీయూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను ఎంపీడీవో రమాదేవి, ఎంఈవో కొలిశెట్టి పూర్ణచందర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులకు టీయూ టీఎఫ్ క్యాలెండర్, డైరీలను అందజేశారు. అనంతరం ఎంపీడీవో రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలన్నారు. అనంతరం ఎంఈవో పూర్ణచందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో అభ్యాసన అభిరుచిని పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీ సతీశ్ కుమార్, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి కళ్యాణ్ కుమార్, ఏఎస్ఎన్ రాజు, ఎంవీ కృష్ణారావు, అజీజ్‌పాషా, శౌరీ, చిరంజీవరెడ్డి, రమాదేవి, సుకన్య, హీరాలాల్, యాకూబ్‌పాషా, రమేశ్ ఉన్నారు.



డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో, ఎంఈవోలు

'ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు కృషిచేయాలి'

నర్సంపేట,నమస్తేతెలంగాణ: ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు కృషిచేయాలని లయన్స్‌క్లబ్ వరంగల్ స్పోర్ట్స్ యూనిట్ వరంగల్ రేంజ్ చైర్మన్ సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం నర్సంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన' అనే అంశంపై వ్యాసరచన పోటీలు, సదస్సును నిర్వహించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. విద్యార్థులు చదువుతో పాటు సేవలను అలవర్చుకోవాలని వివరించారు. వ్యాస రచనలో విజేతలైన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీ రవీందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అఫీసర్ కోగిల భిక్షపతి, కిషోర్‌కుమార్, సదానందం, శ్రీను, సురేందర్, స్వామి, మాలతి, నిర్మల పాల్గొన్నారు.

'యువత సంక్షేమాన్ని వదిలేసిన కేంద్రం'

నర్సంపేట, నమస్తేతెలంగాణ : యువత సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఎంసీపీఐయూ జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి అన్నారు. శుక్రవారం నర్సంపేటలోని ఎంసీపీఐయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ వల్ల పరిశ్రమలు మూతబడి దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువకులు నిరుద్యోగులుగా మారుతున్నారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ నెల 7న గీసుగొండలో నిర్వహించనున్న ఏఐఎఫ్‌డీవై జిల్లా మహాసభలకు యువత అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, మోతీలాల్, మల్లయ్య, రమేశ్, సురేందర్, సదానందం,చంద్రమౌళి పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యాలయం ముట్టడి

నర్సంపేట,నమస్తేతెలంగాణ : నర్సంపేట బీజేపీ జిల్లా కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముట్టడించారు. అంబేద్కర్ సెంటర్ నుంచి ద్వారకపేట రోడ్డులో ఉన్న బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కల్లెపెల్లి ప్రణయదీప్ మాదిగ మాట్లాడుతూ బీజేపీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెడతామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో బిల్లుప్రవేశపెట్టాలని కోరారు. కార్యక్రమంలో విజయ్, వెంకటేశ్వర్లు, శోభన్‌బాబు, బాబు, సతీశ్, ప్రభాకర్, రమేశ్, చందు, అనిల్,అనూష, అపర్ణ, భరత్, నవీన్, భిక్షపతి, నర్సయ్య, స్వామి, ఎల్లయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంస్థల ప్రతినిధులు

స్వయం ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

రాయపర్తి, జనవరి 05 : మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు అందుబాటులో ఉన్న స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అన్ని గ్రామాల నిరుద్యోగ యువతకు సన్ స్కిల్స్ సంస్థ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి కల్పన రంగాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత విద్యలు అభ్యసించిన యువత సైతం ఉద్యోగాల కోసం ప్రభుత్వాల వైపు చూస్తూ కాలాన్ని వృథా చేసుకుంటుందన్నారు. ప్రతీ ఒక్కరు అందుబాటులోఉన్న స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థల బాధ్యులు పాల్గొన్నారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే చల్లా పర్యటన

ఆత్మకూరు : మండలంలోని పెద్దాపురం గ్రామంలో శనివారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించనున్నట్లు స్థానిక సర్పంచ్ రాయరాకుల యాదమ్మ తెలిపారు. ఉదయం 8గంటలకు మిషన్ కాకతీయ మూడో విడత పనుల్లో భాగంగా గ్రామంలోని ఊర చెరువు పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా ఆత్మకూరు పెద్ద చెరువు పనులకు ఉదయం 9 గంటలకు శంకుస్థాపన చేస్తారని టీఆర్ఎస్ నాయకులు తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై పర్యటనను విజయవంతం చేయాలని వారు కోరారు.

ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశానికి ప్రతిభా పరీక్ష

పరకాల, నమస్తే తెలంగాణ : హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి మైనార్టీ విద్యార్థులకు ప్రతిభా పరీక్షలను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జకాట్ అండ్ చారిటబుల్ ట్రస్టు జిల్లా ఇన్‌చార్జి అబ్దుల్ సత్తార్ తెలిపారు. ఈ మేరకు గణితం, సామాన్యశాస్త్రం, ఆంగ్ల సబ్జెక్టులో ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈపరీక్షలో ప్రతిభ కనబర్చిన వారికి కళాశాలలో ప్రవేశానికి అర్హత కల్పిస్తామని తెలిపారు. మైనార్టీ విద్యార్థులు తమ పేర్లను జనవరి 22వ తేదీలోపు నమోదు చేసుకోవాలన్నారు. పరీక్షలను వరంగల్ సుఫా హైస్కూల్, ములుగులోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్, మహబూబాబాద్‌లోని వర్సాటైల్ హైస్కూల్, జనగామలోని సెయింట్ పాల్స్ హైస్కూళ్లలో నిర్ణీత తేదీలలో ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9885443197నెంబర్‌కు ఫోన్ చేయాలని ఆయన కోరారు.



ఇరుముడి ధరించి శబరిమలకు బయలుదేరిన స్వాములు

ఘనంగా ఇరుముడి ధారణ

శబరిమలకు తరలిన స్వాములు

శాయంపేట, జనవరి 5 : మండలంలోని శ్రీమత్స్యగిరిస్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములకు ఇరుముడి ధారణ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వాములు శబరిమలకు తరలివెళ్లారు. గురుస్వాములు సామల రవీందర్, పసునూటి భిక్షపతితో పాటు సామల రామ్మూర్తి, శ్రీకాంత్, నాగరాజు తదితర స్వాములు ఇరుముడిని ధరించారు. ఇరుముడితో అయ్యప్పనామ సంకీర్తనలు చేస్తూ శోభాయాత్ర చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సామల భిక్షపతి, దిడ్డి రమేశ్ స్వాముల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

ఎంపీడీవో నర్మద

ఆత్మకూరు, : మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఇంటింటికీ వ్యక్తి గత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో నర్మద అన్నారు. శుక్రవారం మండలంలోని కటాక్షపురం, హౌసుబుజుర్గు, పెద్దాపురం, ఆత్మకూరు గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆమె మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరుగుదొడ్డి నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనిస్తుందన్నారు. లబ్ధిదారులు ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆత్మకూరు, దామెర మండలాల్లో 19 గ్రామాలు ఇప్పటి వరకు ఓడీఎఫ్‌గా ప్రకటించామన్నారు. మిగిలిన గ్రామాల్లోని ప్రజలు మరుగుదొడ్లు నిర్మించుకుంటున్నారన్నారు. ఓడీఎఫ్‌గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎవరైనా మరుగుదొడ్డిని నిర్మించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే వారికి సంక్షేమ పథకాలు అందవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వెంకటనారాయణ, సర్పంచులు నాగెల్లి సామెల్, మంగళపల్లి రజిత, రాయరాకుల యాదమ్మ, కారోబార్లు రాంబాబు, సురేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



మరుగుదొడ్డి నిర్మాణపనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

దామెర : ప్రతీ ఒక్కరు మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని మండలంలోని ఊరుగొండ సర్పంచ్ జక్కుల రాణి కోరారు. శుక్రవారం ఓడీఎఫ్ పథకంలో నిర్మించిన మరుగుదొడ్ల నిర్మాణాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకోసం ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.12 వేలు అందజేస్తోందన్నారు. ప్రభుత్వ అందజేస్తున్న నిధులను వినియోగించుకుని మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుదర్శన్, టీఆర్ఎస్ నాయకులు సిలివేరు నర్సయ్య, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ జక్కుల రవీందర్ పాల్గొన్నారు.

ఓటర్ జాబితాలో తప్పొప్పలను సరిచేసుకోవాలి

తహసీల్దార్ సత్యనారాయణ



మాట్లాడుతున్న తహసీల్దార్ సత్యనారాయాణ

సంగెం, జనవరి 05 : ఓటరు జాబితాను చూసుకుని తప్పొప్పులను సరిచేసుకోవాలని తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ అన్నారు. సంగెం తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఓటరు తుది జాబితా ప్రచురణ సమావేశం రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునే విధంగా ఆయా పార్టీల నాయకులు కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం రూపొందించిన ఓటరు జాబితా అన్ని పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శుల వద్ద అందుబాటులో ఉందని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ అల్లం రాజ్‌కుమార్ వివిధ పార్టీల నాయకులు కందకట్ల నరహరి, మునుకుంట్ల కోటేశ్వర్, కోడూరి శ్రీనివాస్‌రావు, మొలుగూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి ఎంపీడీవోగా సంతోశ్‌కుమార్



వర్ధన్నపేట, నమస్తే తెలంగాణ, జనవరి 5 : పర్వతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సీహెచ్. సంతోశ్ నియమిస్తూ శుక్రవారం కలెక్టర్ ఆమ్రపాలి కాట ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు సంతోష్‌కుమార్ ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్నారు. ఇటీవలే నూతనంగా ఎంపీడీవోగా ఉద్యోగం పొందిన సంతోశ్‌కుమార్ మొదటి పోస్టింగ్ పర్వతగిరికి కేటాయించారు. కాగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న సంతోష్‌కుమార్‌కు కార్యాలయం అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో తనిఖీ

దామెర, జనవరి 5: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను రాష్ట్ర మానిటరింగ్ కమిటీ సభ్యులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల బోధన తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంపై ఆరా తీసి రికార్డులను పరిశీలించారు. రీడింగ్, రైటింగ్, ఆర్థమెటిక్స్ ప్రోగ్రాంపై ఉపాధ్యాయులకు కమిటీ సభ్యులు రాజన్న, సురేశ్, డీ రాజమౌళి సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దాస్ కుమారస్వామి పాల్గొన్నారు.

కొమ్మాల గ్రామ మున్నూరు కాపు సేవా సహకార సంఘం అధ్యక్షుడిగా స్వామి

గీసుగొండ, జనవరి 05 : కొమ్మాల గ్రామ మున్నూరు కాపు సేవా సహకార సంఘం గ్రామశాఖ అధ్యక్షుడిగా సాయిలి స్వామిని శుక్రవారం ఆ సంఘం గ్రామశాఖ బాధ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మాడిశెట్టి కు మారస్వామి, ప్రధాన కార్యదర్శిగా ఎడ్లబాబు, కోశాధికారిగా సాయిలి రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మాడిశెట్టిమల్లయ్య, సాయిలి సాంబయ్య, బుచ్చయ్య, మాడిశెట్టి రఘు,సంజీవ, మధు, మల్లయ్య, శ్రీధర్, ఎడ్ల తిరుపతి ఎన్నుకున్నారు.

విద్యార్థులు సేవా భావాన్ని కలిగి ఉండాలి

ఎంపీడీవో భద్రూనాయక్

సంగెం : విద్యార్థులు సేవా భావాన్ని కలిగి ఉండాలని సంగెం ఎంపీడీవో భద్రునాయక్ అన్నారు. మండలంలోని పల్లార్‌గూడ గ్రామంలో శుక్రవారం వరంగల్ ఏవీవీ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ మీరేశ్వర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ సమాజంలో జరిగే రుగ్మతలపై విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మండలాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మాల కట్టయ్య, సర్పంచ్ అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కుమారస్వామి , కార్యదర్శి కలీల్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో భద్రూనాయక్

వర్గీకరణకు పార్టీలు సహకరించాలి

వర్ధన్నపేట, నమస్తే తెలంగాణ, జనవరి 05 : ఎస్సీ వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు జడ సతీశ్, జిల్లా ఉపాధ్యక్షుడు నాంపెల్లి యాకయ్య అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం వర్గీకరణ ఉద్యమానికి సహకరించాలని కోరుతూ అన్ని పార్టీల నాయకులకు వినతిపత్రాన్ని అందజేశారు. దీనికి పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలు అన్ని సంక్షేమ ఫలాలు పొందాలంటే వర్గీకరణ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దుబ్బ యాకయ్య, ఈరెల్లి శ్రీనివాస్, సామేలు, మహేశ్, శ్రీధర్, రమేశ్, కృష్ణమూర్తి, చంద్రయ్య, సంజీవ, ప్రభాకర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత హృద్రోగ వైద్యశిబిరం

పరకాల, నమస్తే తెలంగాణ : పట్టణంలో ఆదివారం హృద్రోగ (గుండె) జబ్బుల ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పట్టణానికి చెందిన దార్న కుమారస్వామి శుక్రవారం తెలిపారు. కుమారస్వామి మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ప్రాంగణంలో హైదరాబాద్ నిమ్స్‌కు చెందిన డాక్టర్ మల్లికార్జున్‌రావు ఈ శిబిరానికి హాజరై పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఉదయం 12గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు జరిగే ఈ శిబిరానికి హృద్రోగులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'పక్కా గృహాలు మంజూరు చేయాలి'

వర్ధన్నపేట, నమస్తే తెలంగాణ, జనవరి 05 : అర్హులైన నిరుపేదలకు పక్కా గృహాలను మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎలుమకంటి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని 195 సర్వే నెంబర్‌లో నివేశిత స్థలాలను డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ కనకయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొండేటి రామకృష్ణ, ఐత రేణుక, అహల్య, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

దామెర : మండల కేంద్రంతోపాటు ల్యాదెళ్ల, సింగరాజుపల్లి, వెంకటాపూర్, ఒగ్లాపూర్, తక్కళ్లపాడ్ గ్రామాలకు శనివారం ఉదయం 10 గంటల 30 నిముషాల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఎన్పీడీసీఎల్ ఆత్మకూరు ఆపరేషన్స్ ఏఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మార్గాల్లో 11కేవీ విద్యుత్ లైన్ పునరుద్ధరణ పనులు జరగనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు గమనించాలని కోరారు.



సంఘం జిల్లా నూతన కార్యవర్గం

ఏకగ్రీవంగా తెలంగాణ ఉద్యమ కారుల జిల్లా కార్యవర్గం

గీసుగొండ, జనవరి 05 : తెలంగాణ ఉద్యమ కారుల సంఘం జిల్లా కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్పొరేషన్ పరిధిలోని గొర్రెకుంట శివారు ప్రొఫెసర్ జయశంకర్ క్రాస్ వద్ద నిర్వహించిన సంఘం ఈ సమావేశంలో కార్యవర్గాన్ని ప్రకటించారు. సంఘం జిల్లా కన్వీనర్‌గా సందెల సునీల్, జిల్లా కోకన్వీనర్లుగా చింతం సదానందం, పెండ్లి మహిపాల్‌రెడ్డి, పోలెపాక ఆరోగ్యం, బొచ్చుకుమార్, అంకతి రవి, మిద్దెపాక విజయ్ , కార్యవర్గ సభ్యులుగా గుర్రం రఘు, తరగల ప్రసాద్, కొంగ సురేందర్, కౌడగాని శంకర్, బండారి భిక్షపతి, గుండేటి కొర్నెలు, తాళ్లపల్లి ఉమ, మోహన్, గంగుల రమేశ్, వేల్పుల రమేశ్, శ్రీరామోజు భిక్షపతి, కోదండరాం, సమ్మయ్య, ఓదెలు, గజ్జిరాజును ఎన్నుకున్నారు. త్వరలోనే సీఎం కేసీఆర్‌ను కలిసి ఉద్యమ కారుల సమస్యలను వివరిస్తామని అధ్యక్షుడు సునీల్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

NAMASTHE TELANGANA CLASSIFIEDS

SERVICES

WATER LEAKAGE

★అంజని వాటర్ ప్రూఫింగ్. బాత్‌రూమ్స్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్స్, రూఫ్స్, స్లాబ్స్,ఎలాంటి బిల్డింగ్ లీకేజైనా కెమికల్స్‌తో 10 సం|| గ్యారెంటీతో చేయబడును. Ph: 8074400114
NT-192193

WANTED

jobs Apply Now!

★ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్/జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128.
NLG_10606

★SS గ్రూప్ కంపెనీలలో పనిచేయుటకు A|| సూపర్‌వైజర్స్, ప్రొడక్షన్ సూ||వైజర్స్, B.Sc. కెమిస్ట్రీ, ITI ట్రేడ్స్, హెల్పర్స్, ప్యాకర్స్ అర్జంటుగా కావలెను. జీ : 13000 - 18000/-. రూం+ మీల్స్ సౌ||. Q : 5th–డిగ్రీ, డై||ఆఫీస్ Ph: 7330266175
NT-195339

అర్జెంటుగా కావలెను

★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పని చేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th నుండి 10th, ITI, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, స్త్రీ/పు, జీ: 18K to 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరం లేదు. Ph : 9502428163/ 7793973822.
NT-189828

వెంటనే కావలెను

★స్టార్ట్ అప్ కంపెనీ కోసం సేల్స్ అండ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతంతోపాటు ఫుడ్ మరియు కంపెనీ నుండి ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ కూడా ఇవ్వబడును. సెల్: 7032564292, 9321070411
NTW-187455

కేర్ టేకర్ కావలెను

★అమెరికాలోని కొలంబస్ పట్టణంలో 2 సం||ల బాబును పరిరక్షించడానికి 45 సం||లలోపు వయసు, వీసా పాస్‌పోర్ట్ కల్గియున్న మహిళ కావలెను. సెల్: 9704246209, 9700385527.
NTW-000

REAL ESTATE

PLOT FOR SALE

★గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్‌డ్ లే అవుట్ మడికొండ NH168 రింగ్‌రోడ్డును అనుకోని DPS, HPS, IT పార్కుకు అతిసమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం. బ్యాంక్ లోన్. పాక రవి. 9390792416.
NTW-187512

★వరంగల్ సాక్షి ప్రెస్‌కు Oppలో 250గ|| వెస్ట్‌ఫేస్ ఓపెన్ ప్లాట్ 33' రోడ్ ఆనుకొని హైవేకు 2nd బిట్టు అమ్మబడును. డైరెక్ట్ సంప్ర|| నో బ్రోకర్స్. Ph: 9985333398
NT-195310

★వరంగల్ హైవే ఫేసింగ్ LP No.96/2016 గేటెడ్ లేఅవుట్‌లో బ్యాంక్‌లోన్ సదుపాయంతో ఇండ్ల స్థలాలు. సంప్ర: 7702113618
NT-197009

GRAND OPENING On 7-1-2018
DTCP APPROVED LAYOUT @ YADADRI
భూమి పూజ ఆఫర్
Per Sqyd 3999/-
Yadadri-Wangapally Main Road
9948087333
9948087444

ఇండస్ట్రియల్ ప్లాట్లు అమ్మబడును

★జనగామ జిల్లాలో Hyd-Wgl హైవే ప్రక్కన అంబేద్కర్ నగర్ ఇండస్ట్రియల్ TSIIC ప్లాట్స్ 600, 1000, 1300, 10,000 చ.గజాల ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర: 9701544470
NTW-187328

EDUCATION

DISTANCE EDUCATION

★Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MCA, MBA, JMC, IT, BLISc, M.LISc, M.S.W. 9030577221, 9392919190.
KMM-17-18/15

EDUCATION TRAINING

★కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ HIHM ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్స్ 2/3/6 నెలలలో నేర్చుకుంటూ ఉద్యోగం. 10th/ఇంటర్/డిగ్రీ(పాస్/ఫెయిల్). Ph: 8179389986.
NT-197203

కావలెను

మా సంస్థలో ఉద్యోగాలకై కనీస విద్యార్హత: డిగ్రీ / MBA కల్గి ఇంగ్లీష్‌లో ప్రావీణ్యం ఉన్న యువతీ, యువకులైన, అభ్యర్థు లను ఆహ్వానిస్తుంది. రూ|| 20,000/-ల వరకు జీతం. తేది: 07-01-2018 ఆదివారం ఉదయం 11 గంటలకు RLK కాంప్లెక్స్, హంటర్ రోడ్, వరంగల్ నందు ఇంటర్వ్యూలకై హాజరు కాగలరు.

సంప్రదించవలసిన సెల్
9490335383
9440405119
9704699900

WANTED

యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరికి అతి చేరువలో Z.P రోడ్డు కు అనుకోని ఉన్న D.T.C.P వెంచర్‌ను మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన (Mrkg) Agencices కావలెను. సంప్ర|| 94915 52727, 99499 00928

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

శభాష్.. పరకాల పోలీస్

తనిఖీలో ఏసీపీ సుధీంద్ర అభినందన



పోలీస్ స్టేషన్‌ను తనిఖీ నిర్వహిస్తున్న ఏసీపీ సుధీంద్ర

Monosomic	21	7	21	41
Haploid	28	28	7	21
Nullisomic	42	40	42	40
Trisomic	43	42	43	43

63) Which one of the following triplet codes is correctly matched with its specificity for an amino acid in protein synthesis or as a start or stop codon ?
1) UCG-Start 2) UUU-Stop
3) UGU-Leusine 4) UAC-Tyrosine

64) The production of a human protein in bacteria by genetic engineering is possible because
1) Bacterial cell can carry out the RNA splicing reactions
2) The mechanism of gene regulation is identical in humans and bacteria
3) The human chromosome can replicate in bacterial cell
4) The genetic code is universal

65) During transcription , holoenzyme RNA polymerase binds to a DNA sequence and the DNA assumes a saddle-like structure at that point. What is that sequence called ?
1) CAAT box 2) GGTT box
3) AAAT box 4) TATA box

66) Which one of the following statement is true for protein synthesis (translation) ?
1) Amino acids are directly recognized by mRNA
2) The third base of the codon is less specific
3) Only one codon codes for an amino acid
4) Every tRNA molecule has more than one amino acid attachment site

67) Which one correctly describes homologous structures ?
1) Organs with anatomical similarities but performing different functions
2) Organs with anatomical similarities but performing same functions
3) Organs that have no function now but had an important function in ancestors
4) Organs appearing only in embryonic stage and disappearing later in the adult

68) Potato and sweet potato have edible parts that are
1) Homologous 2) Analogous
3) Recent introductions
4) Two species of the same genus

69) Which of the following is the correct sequence of events in the origin of new species according to Darwinism ?
1) Natural selection, variation & their inheritance , survival of fittest, struggle for existence , high rate of reproduction
2) High rate of reproduction ,constancy in number, struggle for existence, inheritable variations, survival of fittest natural selection
3) High rate of reproduction, variations, constancy in number, struggle for existence, survival of fittest
4) Variation, high rate of reproduction , constancy in number, struggle for existence, survival of fittest, natural selection

70) A prescription letter reads the following treatment advise – Metronidazole, Tinidazole, Emetine. Which amongst the following diseases is it dealing with ?
1) Dengue 2) Malaria
3) Amoebiasis 4) Pneumonia

71) Which of the following immunity is conferred by the transfer of immune products such as antibodies from an individual into a non-immune individual ?
1) Adaptive immunity
2) Specific immunity
3) Active immunity
4) Passive immunity

72) The use of cannabis products(bhang, charas,ganja,marijuana, and hashish)
1) Causes depression of brain activity and feeling of calmness
2) Alters thought , perception, and feelings
3) Suppresses brain function and relieves pain
4) Stimulates the nervous system and increases alertness and activity

73) Cybrid is a result of
1) Fusion of cytoplasm and nuclei of the two somatic cells
2) Fusion of cytoplasm of two somatic cells but the nuclei remain unfused
3) Fusion of cytoplasm of two somatic cells, but the nucleus of one cell persists and the nucleus of the second cell degenerates
4) Fusion of cytoplasm of two somatic cells, but one part of the nucleus of one cell fuses with the entire nucleus of the second cell

74) Which one of the following is an example of carrying out biological control of pests/diseases using microbes ?
1) Nucleo polyhedral virus against white rust in Brassica
2) Bt-cotton to increase cotton yield
3) Lady bird beetle against aphids in mustard
4) Trichoderma sp. against certain plant pathogens

75) The conventional method for naming restriction enzymes is followed. In case of Eco RI, the "R" indicates
1) Genus 2) Species
3) Name of the scientist 4) Strain

76) Restriction endonucleases are most widely used in recombinant DNA technology . They are obtained from
1) Bacteriophage 2) Bacterial cells
3) Plasmids 4) All prokaryotic cells

77) DNA fingerprinting refers to
1) Techniques used for the identification of fingerprints of individuals
2) Molecular analysis of profiles of DNA samples
3) Analysis of DNA samples using imprinting devices
4) Techniques used for molecular analysis of different specimens of DNA

78) Which of the following cry gene codes for the protein which can control the corn borer effectively ?
1) cry I Ac 2) cry II Ab
3) cry I A b 4) cry II Ac

79) Which of the following techniques is based upon the principle of antigen-antibody interaction ?
1) PCR 2) ELISA
3) Recombinant DNA technology
4) RNA interference

80) The capacity to blend with surroundings is called
1) Hibernation 2) Mimicry
3) Camouflage 4) Aestivation

81) The increased number & density of species in the region of ecotone is called
1) Edge effect
2) Sympatric speciation
3) Dominance 4) Abundance

82) The interaction between two living organisms of different species which is beneficial to both but is not obligatory because they can live without each other is known as
1) Proto-cooperation
2) Mutualism or symbiosis
3) Commensalism 4) Amensalism

83) Sacred groves are especially useful in
1) Generating environmental awareness
2) Preventing soil erosion
3) Year-round flow of water in rivers
4) Conserving rare and threatened species

84) The amount of living material & nutrients present in different trophic levels & soil at any given time are called, respectively
1) Standing state & standing crop
2) Standing crop & standing state
3) Standing state & standing quality
4) Biomass & standing crop

85) Which one of the following is not a functional unit of an ecosystem ?
1) Decomposition 2) Productivity
3) Stratification 4) Energy flow

86) Threats to biodiversity come from
1) Habitat loss
2) Over exploitation
3) Intensive agriculture
4) All of the above

87) Establishment of national parks and sanctuaries is a strategy for
1) Conservation of wildlife
2) Studying wildlife biology
3) Creating awareness about wildlife
4) Preventing wild animals entering villages

88) Greenhouse gases are
1) Absorbers of long-wave radiations from the earth
2) Transparent to both solar radiations and long-wave radiation from the earth
3) Absorbers of solar radiations for warming the atmosphere
4) Transparent to emissions from the earth for passage into outer space

Key

53) 1	54) 3	55) 4	56) 1	57) 3	58) 2
59) 4	60) 2	61) 3	62) 4	63) 4	64) 4
65) 4	66) 2	67) 1	68) 2	69) 2	70) 3
71) 4	72) 2	73) 3	74) 4	75) 4	76) 2
77) 2	78) 3	79) 2	80) 3	81) 1	82) 1
83) 4	84) 2	85) 3	86) 4	87) 1	88) 1

ఆడపిల్ల పుడితే అధైర్య పడొద్దు


సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం

మేనమామ సీఎం కేసీఆర్ అండగా ఉన్నారు..

- 24గంటల విద్యుత్ దేశ చరిత్రలో నిలుస్తుంది
- నిరుపేదలకు చేరుతున్న సంక్షేమ ఫలాలు
- తెలంగాణ ప్రభుత్వ పాలనలో ప్రజల ముఖాల్లో చిరునవ్వులు
- మిషన్ భగీరథకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు
- నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్ది
- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

నర్సంపేట రూరల్ : ఆడపిల్ల పుడితే నిరుపేద తల్లిదండ్రులు అధైర్య పడొద్దని, ముఖ్యమంత్రి కేసీఆర్ మేనమామగా వారికి అండగా ఉన్నారని ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రెండో విడత పల్లె ప్రగతి కార్యక్రమం శుక్రవారం నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి, ముత్తోజిపేట, రాజుపేట, కమలాపురం గ్రామాల్లో కొనసాగింది. ఇటుకాలపల్లిలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పల్లెప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత మహిళలు మంగళహారతులు, బతుకమ్మలు, బోనాలతో డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికారు. ఇటుకాలపల్లిలో ప్రధాన రహదారిపై భారీర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ..ఆడపిల్లల పెండ్లిళ్లు చేయడానికి తల్లిదండ్రులు పడే తపన తనతోపాటు సీఎం కేసీఆర్‌కు తెలుసని, మనసున్న మన ముఖ్యమంత్రి పెండ్లి ఖర్చుల కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద రూ.75,116 అందిస్తున్నారన్నారు. ఆ డబ్బులు కూడా ఆడబిడ్డ తల్లిదండ్రులకే చెందాలనే ఉద్దేశంతో చెక్కులను అమ్మాయి తల్లి పేరిట అందిస్తున్నట్లు తెలిపారు. నూతన సంవత్సర కానుకగా ఈనెల ఒకటి నుంచి అన్నిరంగాల వారికి 24గంటల ఉచిత, నాణ్యమైన నిరంతర విద్యుత్‌ను అందిస్తున్నామని స్పష్టం చేశారు. 24గంటల విద్యుత్ భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వాలు 60ఏళ్లలో చేయని అభివృద్ధిని మూడున్నరేళ్లలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిత్యం పరితపించే పెద్ది సుదర్శన్‌రెడ్డి గత హరితహారంలో రాష్ట్రంలో రెండు సార్లు ప్రథమ స్థానంలో నిలిచి రూ.20కోట్ల అభివృద్ధి నిధులు తెచ్చుకున్నాడని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 35లక్షల మంది రైతులకు చెందిన రూ.16వేలకోట్ల పంటరుణాలు మాఫీ చేసిన ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రస్తుతం రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, వానకాలం, యాసంగి పంటలకు వేర్వేరుగా రూ.4వేల చొప్పున ఎకరానికి మొత్తం రూ.8వేలు అందిస్తామని తెలిపారు. కేసీఆర్ కిట్టుకు రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, అంతేగాక అబ్బాయి పుడితే రూ.12వేలు, అమ్మాయి పుడితే రూ.13వేలు అందిస్తున్నట్లు చెప్పారు. గత ఎన్నికల్లో నియోజకవర్గంలో గెలిచిన వ్యక్తి మనకు కనిపించడం లేదని, దర్జాగా కాంట్రాక్టు పనులు చేసుకుంటూ కాలం వెల్లదీస్తున్నాడని అన్నారు. నియోజవర్గ ప్రజలు అవకాశం ఇవ్వకపోయినప్పటికీ పెద్దిసుదర్శన్‌రెడ్డి ప్రజల మధ్యనే ఉంటూ, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాడని తెలిపారు.

పల్లెలను ప్రగతిబాట పట్టించేందుకే..: పెద్ది సుదర్శన్‌రెడ్డి

పల్లెలను అభివృద్ధి బాట పట్టించేందుకే పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఇటుకాలపల్లి, ముత్తోజిపేట, రాజుపేట, కమలాపురం గ్రామాల్లో నిర్వహించిన పల్లెప్రగతి కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ..మహిళలు కోరిన వెంటనే 35శాతం సబ్సిడీపై ఊరికి రెండు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నిధులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మిషన్ భగీరథ పనులు గ్రామాల్లో చురుగ్గా కొనసాగుతున్నాయని, మరో మూడు నెలల్లో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీటిని నల్లాల ద్వారా అందిస్తామన్నారు. గోదావరి జలాలను నర్సంపేట నియోజకవర్గానికి తీసుకొచ్చి రైతుల రెండు పంటల సాగుకు నీటిని అందించేందుకు కృషి చేస్తానన్నారు. తాను ఓట్ల కోసం రాలేదని, పల్లె ప్రజల కష్టాలు తెలుకొని పరిష్కరించేందుకు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యంత అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా నర్సంపేటను తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.

జెడ్పీ చైర్ పర్సన్ గద్దల పద్మ మాట్లాడుతూ.. మహిళలు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని తమ కాళ్లమీద తాము నిలబడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్రం అన్నిరంగాల్లో నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. పెద్ది ఎమ్మెల్యే కాకపోయినప్పటికీ సీఎం కేసీఆర్‌తో ఉన్న చొరవతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. టెక్స్‌టైల్ పార్క్‌తో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయన్నారు.

భారీగా నిధులు మంజూరు

డిప్యూటీ సీఎం కడియం ఇటుకాలపల్లిపై నిధుల వర్షం కురిపించారు. ఇప్పల్‌తండాలో ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఉందని పెద్ది చెప్పడంతో స్పందించిన మంత్రి తన ఎమ్మెల్సీ నిధుల నుంచి రూ.8లక్షలు కేటాయించారు. మహిళా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.20లక్షలు ప్రకటించారు. స్థానిక ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో అదనపు గదులు, ప్రహరీ నిర్మాణానికి అంచనాలు తయారుచేసి తీసుకొస్తే నిధులు అందిస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. అదేవిధంగా పెద్ది ఇటుకాలపల్లి అభివృద్ధికి రూ.40లక్షలు కేటాయించారు.


టీఆర్‌ఎస్‌లో భారీ చేరికలు

పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం కమలాపురం గ్రామంలోని పలు పార్టీలు, కుల సంఘాలు, యూత్ సభ్యులు సుమారు వందమంది టీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఇదే గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ నాయకుడు రాంబాబును పెద్ది పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, నాగుర్ల వెంకటేశ్వర్లు, మధన్‌కుమార్, ఆర్డీవో రవి, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, ఎంపీపీ భద్రమ్మ, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నర్సయ్యగౌడ్, అశోక్ కుమార్, రైతు కమిటీ మండల కన్వీనర్ జయపాల్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్లు కుమారస్వామి, రాజేశ్వర్‌గౌడ్, సర్పంచ్‌లు కొమ్మాలు, ఎంపీటీసీ సుధాకర్‌గౌడ్, లావణ్య, నాయకులు కామగోని శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, కిషన్, రమాదేవి, రవికుమార్, రాజు, భిక్షపతి, గోపాల్‌రెడ్డి, భాస్కర్, రాజయ్యయాదవ్, కుమారస్వామి పాల్గొన్నారు.


డిప్యూటీ సీఎంకు వలలు అందిస్తున్న ముదిరాజ్‌లు


సమావేశంలో జై తెలంగాణ నినాదాలు చేస్తున్న ప్రజలు


జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం

జీపీ భవనాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

మండలంలోని రాజుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని శుక్రవారం డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి ప్రారంభించారు. జీపీ బిల్డింగ్‌కు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ భూక్య ధర్మి డిప్యూటీ సీఎంను కోరగా ఆయన వెంటనే స్పందించి రూ.6లక్షల నిధులను ప్రకటించారు. అనంతరం డిప్యూటీ సీఎంను పలువురు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.


ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ

సుడిగాలి పర్యటన

ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి శుక్రవారం నర్సంపేట మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇటుకాలపల్లిలో కొనసాగుతున్న రెండో విడత పల్లె ప్రగతిలో పాల్గొన్నారు. అనంతరం రాజుపేట నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. సన్మానాలు, సత్కారాలకు దూరంగా డిప్యూటీ సీఎం పర్యటన కొనసాగింది.

నర్సంపేట మండలానికి విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరికి పలువురు కార్యకర్తలు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాల్లో మహిళలు మంగళహారతులు, బతుకమ్మలు, బోనాలు, పురుషులు చిరుతలు, గంగిరెద్దులు, ముదిరాజ్‌లు వలలు, బుట్టలు, డప్పుచప్పుళ్లతో ఘనస్వాగతం పలికారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నర్సంపేట ఏసీపీ సునితామోహన్ ఆధ్వర్యంలో నర్సంపేట టౌన్, రూరల్ సీఐలు దేవేందర్‌రెడ్డి, కిషన్, డివిజన్‌లోని అన్ని మండలాల ఎస్సైలు, ఏఎస్సైలు, సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు.


మహిళల కోలాటం

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్ | శాంతి 70 ఎంఎం - నారాయణగూడ | SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్

SVC సంగీత - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ - అత్తాపూర్

- PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
- INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
- INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
- PVR పివిఆర్ - బంజారాహిల్స్
- PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
- PVR పివిఆర్ -పంజాగుట్ట
- PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
- Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
- Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
- BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
- BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
- సినీప్లానెట్ - కొంపల్లి
- మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
- ASIAN సినీ స్వేర్ - ఉప్పల్
- ASIAN రాధిక - కాప్రా
- ASIAN M CUBE - అత్తాపూర్
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ -మూసాపేట్
- ASIAN SHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
- MULTIPLEX VIJAYA LAKSHMI విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
- తాల్లూరి - ఐసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
- Cinetown సినీటౌన్ - మియాపూర్
- TIVOLI టివోళి - సికింద్రాబాద్

- తారకరామ - కాచిగూడ
- పద్మావతి - కాచిగూడ
- రామకృష్ణ - అబిడ్స్
- మంజు - సికింద్రాబాద్
- భ్రమరాంబ - కూకట్‌పల్లి
- మల్లిఖార్జున - కూకట్‌పల్లి
- శివపార్వతి - కూకట్‌పల్లి
- అర్జున్ - కూకట్‌పల్లి
- రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
- వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
- కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
- శ్రీరాములు 70 - మూసాపేట్
- రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
- రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
- రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
- శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
- శారద - కాప్రా
- SVR'S శివశక్తి - కాప్రా
- భుజంగ - జీడిమెట్ల
- రంగ - జీడిమెట్ల

- శ్రీసాయిరాజ - ముషీరాబాద్
- గోకుల్ - ఎర్రగడ్డ
- నాగేంద్ర - కర్మన్‌ఘాట్
- శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
- ఇంద్ర - కర్మన్‌ఘాట్
- జ్యోతి - ఆర్.సి.పురం
- శ్రీలత - ఆర్.సి.పురం
- శ్రీదేవి - ఆర్.సి.పురం
- శ్రీకృష్ణ - ఉప్పల్
- శ్రీనివాస - ఉప్పల్
- రాజ్యలక్ష్మి - ఉప్పల్
- లక్ష్మీకళామందిర్ - అల్వాల్
- నర్తకి - అల్వాల్
- సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
- సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
- శ్రీరమణ 35 - అంబర్‌పేట్
- శ్రీరమణ 70 - అంబర్‌పేట్
- సుష్మ - వనస్థలిపురం
- సంపూర్ణ - వనస్థలిపురం
- విష్ణు - వనస్థలిపురం

- రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
- వైజయంతి - నాచారం
- సాయిరంగ - మియాపూర్
- అంబ - మెహదీపట్నం
- అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
- విజేత - బోరబండ
- సత్యం - అమీర్‌పేట్
- BR హైటెక్ - మాదాపూర్
- సూపర్ - బాలాపూర్
- ఆరాధన - తార్నాక
- విమల్ - బాలానగర్
- కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
- యాకుత్ మహల్ - యాకుత్‌పుర
- విజయలక్ష్మి - మహేశ్వరం
- SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
- రుక్మిణి - పటాన్‌చెరు
- వెంకట్రామ - కాచిగూడ
- శ్రీరామ - బహదూర్‌పుర

- గెలాక్సీ - టోలిచౌకి
- యాదగిరి - సంతోష్‌నగర్
- ప్రియా - మల్లేపల్లి
- శ్రీదేవి - చిలకలగూడ
- శ్రీప్రేమ - తుక్కుగూడ
- కృష్ణ సినిమా - నాగారం
- స్వప్న 70 - కాటేదాన్
- స్వప్న 35 - కాటేదాన్
- సంతోష్ - ఇబ్రహీంపట్నం
- జగదాంబ - ఘట్‌కేసర్
- జ్యోతి - ఐడిఎ బొల్లారం
- కృష్ణ సినిమా - అలియాబాద్
- సెలక్ట్ - మచ్చబొల్లారం
- వెంకటసాయి - కీసర
- లక్ష్మి - శంషాబాద్
- గణేష్ - శంషాబాద్
- వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్

35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00, 2.00, 6.00, 9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

- ప్రసాద్స్ ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
- ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
- ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
- పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
- పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
- పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
- పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
- బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
- బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
- సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
- టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
- విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
- జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
- సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
- సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
- మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
- సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
- మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45
- రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
- M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
- తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
- షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
- శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
- ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
- ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

- మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
- భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
- మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
- శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
- శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
- SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
- భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
- గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
- శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
- శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
- లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
- సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
- శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
- శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
- సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
- గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
- సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
- వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
- కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
- శ్రీదేవి - చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
- స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
- SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
- వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
- గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
- సూపర్ - బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
- కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
- విమల్ - బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
- అంబ - మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా - కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల - సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస - దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ - మాన్వి

సంక్రాంతి శుభాకాంక్షలతో... ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య

35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

- ప్రసాద్స్ ఎన్.టి.ఆర్. గార్డెన్స్
- ఐనాక్స్ - బంజారాహిల్స్
- ఐనాక్స్ MP MALL - కాచిగూడ
- బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
- బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
- సినీప్లానెట్ - కొంపల్లి
- సినీపోలిస్-కూకట్‌పల్లి
- సినీపోలిస్-మల్కాజ్‌గిరి
- మంత్రామాల్ -అత్తాపూర్
- పివిఆర్ - బంజారాహిల్స్
- పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
- పివిఆర్ -పంజాగుట్ట
- పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
- మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- జిపిఆర్-కూకట్‌పల్లి
- సినీ స్క్వేర్ - ఉప్పల్
- రాధిక- కాప్రా
- టివోలి - సికింద్రాబాద్
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
- M CUBE - అత్తాపూర్
- విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
- తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్

లక్ష్మీకళ - మూసాపేట్
సినీటౌన్ - మియాపూర్
శ్రీకృష్ణ 70MM A/C- ఉప్పల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

బీరవెల్లి కుటుంబానికి డిప్యూటీ సీఎం పరామర్శ



బీరవెల్లిని పరామర్శిస్తున్న డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే ఎర్రబెల్లి తదితరులు

గూడూరు, జనవరి5 : టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బీరవెల్లి పుల్లారెడ్డి గతేడాది గుండెపోటుతో మృతిచెందగా శుక్రవారం ఆయన సంవత్సరీకం సందర్భంగా డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అయోధ్యపురం గ్రామానికి చేరుకుని టీఆర్ఎస్ రాష్ట్రనేత బీరెవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, కేసముద్రం మార్కెట్ చైర్మన్ బీరవెల్లి ఉమ, జిల్లా నాయకుడు బీరవెల్లి వేణుగోపాల్‌రెడ్డిని పరామర్శించారు. ఆయనతో పాటు పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్‌రావు, జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డి, నాగుర్ల వెంకన్నతో పాటు జేసీ దామోదర్‌రెడ్డి, డీఈవో సత్యప్రియ, ఆర్డీవో భాస్కర్‌రావు, మండల నాయకులు వేం వెంకట కృష్ణారెడ్డి, కంకటి నర్సయ్య, అల్లి నరేందర్‌రెడ్డి, తులసీరాం, తంగళ్లపల్లి లక్ష్మినారాయణ, జంపయ్య పరామర్శించారు.

రైతులు వివరాలను వెబ్‌పోర్టల్‌లో నమోదు చేయాలి

కలెక్టర్ ఆమ్రపాలి కాటా

నర్సంపేట రూరల్ : 2017–18 సంవత్సరానికి పంట బీమా చేసుకున్న రైతుల వివరాలను వెబ్‌పోర్టల్‌లో నమోదు చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఆమ్రపాలి బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో పంట బీమాపై బ్యాంకర్లు, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా ఇన్సూరెన్స్ కంపెనీలకు రైతుల వివరాలను అందించాల ని బ్యాంకర్లను కోరారు. ఈ మేరకు బ్యాంకర్లకు వెబ్‌పోర్టల్‌లో వివరాల నమోదుపై ఈ నెల 11న అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల ద్వారా అందిస్తున్న ఆర్థిక చేయూత పథకం లబ్ధిదారుల జాబితాను బ్యాంకర్లకు పంపిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంతోష్, జిల్లా వ్యవసాయ అధికారి ఉషా, ఎల్డీఎంహరిప్రసాద్, బ్యాంకర్లు, ఇన్సూరెన్స్ ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

రేపు గవిచర్లలో ఉచిత వైద్యశిబిరం

హాజరుకానున్న పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి నర్సింహారెడ్డి

సంగెం,జనవరి 05 : మండలంలోని గవిచర్ల గ్రామంలో రేపు (ఆదివారం) 'సఫల్ భారత్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. గవిచర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు వైద్య పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యామూర్తి నరసింహారెడ్డి హాజరవుతున్నట్లు వారు తెలిపారు. గ్రామంలోనే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



హద్దురాళ్లను తొలగిస్తున్న సిబ్బంది

అనధికార ప్లాట్లలో హద్దురాళ్ల తొలగింపు

నర్సంపేట, నమస్తేతెలంగాణ: నర్సంపేట నగర పంచాయతీ పరిధిలోని నెక్కొండ రోడ్డు వెంచర్‌లో అనధికార ప్లాట్లు వెలువడంతో రాళ్లను నగర పంచాయతీ అధికారులు తొలగించారు. నెక్కొండ రోడ్డులో కొంతకాలం నుంచి వెంచర్‌ను రియల్‌ఎస్టేట్ చేస్తున్నారు. దానిలో ప్లాట్లకు హద్దురాళ్లను పాతారు. ఈ ప్లాట్లను రియల్ వ్యాపారులు అమ్మకానికి పెట్టారు. అయితే ఈ వీటికి ఎలాంటి అనుమతి లేదని నగర పంచాయతీ అధికారులు గుర్తించారు. వెంటనే వెళ్లి ఆయా ప్లాట్లలోని హద్దు రాళ్లను తొలగించారు. అనుమతి లేని ప్లాట్లను కొనుగోలు చేసి ప్రజలు నష్టపోవద్దని నగర పంచాయతీ కమిషనర్ మల్లికార్జునస్వామి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

శాయంపేట, జనవరి 5: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్ కుమార్ శుక్రవారం తెలిపారు. మండలంలోని కొప్పుల గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు చెప్పారు. రేగొండ నుంచి చిన్నకోడెపాక మీదుగా కొప్పుల నుంచి వసంతాపూర్‌కు ఇసుకను ట్రాక్టర్‌లో తరలిస్తున్నారు. పెట్రోలింగ్ చేస్తూ తనిఖీ చేయగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు తేలిందన్నారు. ఈ మేరకు రేగొండకు చెందిన ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని, డ్రైవర్ కొర్రె రాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. అనుమతుల్లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదు

చెన్నారావుపేట, జనవరి 05 : దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కూచిపూడి జగదీశ్ శుక్రవారం తెలిపారు. మండలంలోని అమీన్‌పేట గ్రామ శివారు రేసులబోడు తండాకు చెందిన గుగులోత్ బీక్యా, కోటేశ్వర్, వెంకటేశ్ తమ భూమిలోకి నల్లాల బావి నీళ్లు వస్తున్నాయని అదే తండాకు చెందిన బాదావత్ బాలు, అతడి భార్య అరుణ, మూడు శ్రీనుపై దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు బాదావత్ బాలు ఫిర్యాదు మేరకు గుగులోత్ బీక్యా, కోటేశ్వర్, వెంకటేశ్ ముగ్గురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీశ్ తెలిపారు.

స్కూల్ బస్సును ఢీకొట్టిన వాహనదారుడు

ఖానాపురం, జనవరి 05 : స్కూల్ బస్సును ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టిన ఘటన మండలకేంద్రంలో శుక్రవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం నర్సంపేట పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు ఖానాపురం రెండోబస్టాండ్ సెంటరు నుంచి కొత్తూరు వైపునకు వెళుతుండగా నర్సంపేటకు చెందిన సురేశ్ బైక్‌తో స్కూల్ బస్సును ఢీకొట్టి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో సురేశ్‌కు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు దవాఖానకు తరలించారు.



బొప్పాయి తోటను పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారి సుహాసిని

బంతి, బొప్పాయి తోటలను పరిశీలన అధికారులు

దుగ్గొండి, జనవరి 05 : మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న పూలు, పండ్ల తోటలను శుక్రవారం నర్సంపేట డివిజన్ ఉద్యానశాఖాధికారి లింగాల సుహాసిని పరిశీలించారు. మండంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన కొలువుల రాజమల్లు, కొత్తపల్లి తిరుపతి బంతి, బొప్పాయి తోటలను సాగు చేస్తున్నారు. ఆ రైతుల కోరిక మేరకు హార్టికల్చర్ అధికారులు తోటలను పరిశీలించి అధిక లాభాలను గడించేందుకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ అధికారి సుహాసిని మాట్లాడుతూ వాణిజ్య పంటలపై ఆసక్తిని తగ్గించి పండ్లు, పూలతోటలను సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో రైతులు రాజమల్లు, ప్రభాకర్, తిరుపతి, రాజు పాల్గొన్నారు.

'పరిశోధనల ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ హరిహరన్

నర్సంపేట రూరల్: విద్యార్థులు తమ పరిశోధనల ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలని బిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీఎస్ హరిహరన్ అన్నారు. శుక్రవారం మండలంలోని లక్నెపల్లి గ్రామ శివారు బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'వీఎల్ఎస్సై ఫ్రంట్ ఎండ్ డిజైన్' అనే అంశంపై జరిగే రెండు రోజుల అవగాహన సదస్సును బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వీఎస్ హరిహరన్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాలకు చెందిన విద్యార్థులకు ఇలాంటి వర్క్‌షాపులు ఎంతో ఉపయోగపడ్తాయన్నారు. ప్రతి విద్యార్థి తమ పరిశోధనల ద్వారా భవిష్యత్‌లో ఇంకా నూతన విషయాలను ఆవిష్కరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిజై న్ ఇంజినీర్ శ్రవణ్‌కుమార్, ఏవో సలేంద్రసురేశ్, మేనేజర్ పెండ్యాల యాదగిరి, విభాగాధిపతులు సన్యాసిరావు, రాధాకృష్ణ ఉన్నారు.

పెట్రోల్ బంక్‌ను తనిఖీ చేసిన అధికారులు



నెక్కొండలోని పెట్రోల్ బంక్‌ను తనిఖీ చేస్తున్న అధికారులు

నెక్కొండ, జనవరి 05 : మండల కేంద్రంలోని దుర్గా ఫిల్లింగ్ స్టేషన్‌ను రీజినల్ డిప్యూటీ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ అధికారి బలరామ్ శుక్రవారం రాత్రి తనిఖీ చేశారు. పెట్రోల్ బంక్‌ల్లో నాణ్యమైన డిజిల్, పెట్రోల్‌ను సరైన కొలతలు, ప్రమాణాలపై ఆరా తీశారు. పౌర సరఫరాల శాఖ లీగల్ మెట్రాలజీ స్టేట్ కంట్రోలర్ సీవీ ఆనంద్ ఆదేశాల మేరకు తనిఖీలను నిర్వహించినట్లు తెలిపారు. వినియోగదారులకు పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగినా, ధరలు, కొలతల్లో ఎలాంటి మార్పులు ఉన్నట్లు గుర్తించినా వినియోగదారులు స్థానిక పోలీస్ స్టేషన్, కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. తనిఖీలో లీగల్ మెట్రాలజీ జిల్లా అధికారి రాజేశ్వర్‌రావు, నెక్కొండ ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

సంగెం,జనవరి 05 : మండలంలోని తిమ్మాపురం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల గుడి సె కాలిపోయింది. బాధితుడు, స్థానికులు కథనం ప్రకారం తిమ్మాపురం గ్రామానికి చెందిన చెల్కప ల్లి వెంకటయ్యకు చెందిన గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తి గా దగ్ధమైంది. ప్రమాదంలో ఇంట్లోని సామాన్లు, బట్టలు పూర్తి గా కాలిపోయాయి. దీంతో స్పందించిన టీఆర్ఎస్ నాయకుడు గన్ను సంపత్ ఇంటిని పరిశీలిం చి బాధితుడికి 25 కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సాయాన్ని అందించారు. విషయాన్ని రెవెన్యూ సిబ్బందికి తెలియజేశారు. ఆయన వెం ట గ్రామ టీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రన్న, రవీందర్, వెంకటయ్య, యాకయ్య ఉన్నారు.



పాకాల సరస్సు వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేసిన పోలీసులు

సూచిక బోర్డులను ఏర్పాటు చేసిన పోలీసులు

ఖానాపురం, జనవరి 05 : మండలంలో పోలీసులు ఎస్సై మ్యాక అభినవ్ ఆధ్వర్యంలోని శుక్రవారం సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు జిల్లా సరిహద్దు, మండల సరిహద్దు, పోలీస్‌స్టేషన్ హద్దులను సూచించే విధంగా పలుచోట్ల బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పాకాల సరస్సు వద్ద మొసళ్లు ఉన్నాయని ప్రమాద హెచ్చరిక బోర్డులు, సరస్సు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలుపుతూ బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్ ప్రదీప్, సునిల్ పాల్గొన్నారు.

గోడ కూలి ఇద్దరికి గాయాలు



ప్రమాదంలో గాయపడిన బుచ్చయ్య, లింగన్న

రాయపర్తి, జనవరి 05: మండల కేంద్రంలో బుధవారం రాత్రి ఇంటి గోడ కూలిన ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం స్థానిక చందు బజార్‌లోని మంచాల వెంకటయ్య ఇంట్లో బుధవారం రా త్రి కుటుంబ సభ్యులు భోజనాలు ముగించుకున్న అనంతరం నిద్రకు ఉపక్రమించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఇంటి గోడ ఒక్కసారిగా కూలడంతో నిదురిస్తున్న మంచాల బుచ్చయ్య, బోయినపల్లి లింగన్నకు తీవ్ర గాయాలు కాగా, ప్రమాదంలో యాకాంత, స్వరూప, వెంకటయ్య తృటిలో తప్పించుకున్నారు. ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం వాటిల్లక పోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ ఆమ్రపాలి

జిల్లాను ఓడీఎఫ్‌గా మార్చాలి

సమీక్షలో కలెక్టర్ ఆమ్రపాలి కాట

నర్సంపేట రూరల్ : జిల్లాను ఓడీఎఫ్‌గా మార్చేందుకు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆమ్రపాలి అధికారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ హాల్‌లో మరుగుదొడ్ల నిర్మాణ పనుల పురోగతిపై డీఆర్డీవో వై. శేఖర్‌రెడ్డి అధ్యక్షతన సంబంధిత అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 31వరకు జిల్లాను బహిరంగ మల విసర్జన రహిత జిల్లా(ఓడీఎఫ్)గా ప్రకటించుకోవాలన్నారు. అన్నిశాఖల అధికారులు తమ పరిధిలోని గ్రామాల్లో అందుబాటులో ఉండి మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయించాలన్నారు. గ్రామాలు, శివారు పల్లెలు, తండాల్లో స్పెషలాఫీసర్లు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు డీఆర్డీవోకు తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులున్నా సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంతోష్, ఎంపీడీవోలు, అధికారులు, స్పెషలాఫీసర్లు తదితరులున్నారు.

ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

సమీక్షలో కలెక్టర్ ఆమ్రపాలి కాట

చెన్నారావుపేట : ఆత్మగౌరవం కోసం ఇంటింటికీ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కలెక్టర్ ఆమ్రపాలి కాట అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో 'స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్' పథకం కింద చేపడుతున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చెన్నారావుపేట మండలంలోని 20 గ్రామాల్లో స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ పథకం కింద 6,998 మరుగుదొడ్లు మంజూరయ్యాయన్నారు. అందులో 3,476 మాత్రమే పూర్తయ్యాయని, 756 మరుగుదొడ్లకు ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదని, 2,766 వివిధ దశల్లో ఉన్నాయన్నారు. 20గ్రామాల్లో ఆరు గ్రామాలు ఉప్పరపల్లి, అక్కల్‌చెడ, తిమ్మరాయిన్‌పహాడ్, మగ్ధుంపురం, పాతమగ్ధుంపురం, గుర్రాలగండిరాజపల్లె వందశాతం మరుగుదొడ్లు పూర్తి చేసుకొని ఓడీఎఫ్ గ్రామాలుగా ఎంపికయ్యాయన్నారు. ఓడీఎఫ్‌గా ఎంపిక కావడానికి కృషి చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బందికి ఆమె అభినందనలు తెలిపారు. ఈ గ్రామాలను ఆదర్శంగా తీసుకొని మిగతా గ్రామాలు వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. ఇంటింటికీ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోనిపక్షంలో రేషన్, పింఛన్లు, కరంట్ సరఫరా నిలిపి వేస్తామని ప్రకటించారు.బోజేర్వు, ఖాదర్‌పేట గ్రామాల్లో మరుగుదొడ్లు ప్రారంభించుకోని లబ్ధిదారుల ఇళ్లలో విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 31వరకు మరగుదొడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు, సిబ్బంది కలిసి ఒక్కొక్కరు పది మరుగుదొడ్లను పూర్తి చేసే బాధ్యతలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి, ఇన్‌చార్జి డీడబ్ల్యూవో స్వర్ణలత, తహసీల్దార్ సుభాషిణి, ఎస్సై కూచిపూడి జగదీశ్, ఎంపీడీవో లక్ష్మీప్రసన్న, ఐసీడీఎస్ సీడీపీవో పద్మ, జెడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి, ఎంపీపీ జక్క అశోక్, ఏపీవో జాకబ్, వైద్యాధికారి భేరి వీరేన్, ఏసీడీపీవో విద్య, ఏపీఎం ఈశ్వరయ్య, సూపరింటెండెంట్ దయాకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, రమాదేవి, గిర్దావర్ మహ్మద్ రషీద్, సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ నిజామొద్దీన్ పాల్గొన్నారు.

నెలాఖరు వరకు మండలాన్ని ఓడీఎఫ్‌గా మార్చాలి

ఖానాపురం : మరుగుదొడ్లు నిర్మించుకోని కుటుంబాలకు రేషన్, పింఛన్, కరంటు సరఫరాను నిలిపివేస్తామని కలెక్టర్ ఆమ్రపాలి హెచ్చరించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయలంలో ఓడీఎఫ్‌పై అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. మొదట ఓడీఎఫ్‌గా ప్రకటించిన కొత్తూరు, రంగాపురం గ్రామల సర్పంచ్‌లు జేరిపోతుల వెంకటేశ్వర్లు, తక్కళ్లపల్లి బాబురావును కలెక్టర్ అభినందించారు. అనంతరం నిర్వహించిన సమీక్షలో తమ గ్రామానికి 538 మరుగుదొడ్లు మంజూరుకాగా, వివిధ దశల్లో పనులు ఉన్నాయని, నిర్మాణ పనులు పూర్తయిన వాటికి మొత్తం బిల్లులు చెల్లించాలని అశోక్‌నగర్ గ్రామ సర్పంచ్ కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ.. కాస్త ఆలస్యమైనప్పటికీ బిల్లులు తప్పకుండా వస్తాయన్నారు. అదేవిధంగా మంజూరీ లేనప్పటికీ మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికీ బిల్లులు ఇస్తామని చెప్పారు. జనవరి 15వరకు వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. ధర్మరావుపేట, బుధరావుపేట గ్రామంలో మరుగుదొడ్ల పనులపై కార్యదర్శి గోవిందరాజులు, ఏపీఎం రామకృష్ణను అడుగగా సరైన సమాధానం చెప్పకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నాటికి వందశాతం మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలని, లేనిపక్షంలో అధికారులను విధుల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. మంగళవారిపేట గ్రామ పరిధిలోని తొమ్మిది తండాల్లో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని కార్యదర్శిని ఆదేశించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. మండలంలో మూడు వేల మరుగుదొడ్లు మాత్రమే నిర్మించాలని, అధికారులు సమష్టిగా కృషి చేస్తే నెలాఖరు వరకు ఓడీఎఫ్‌గా ప్రకటించుకోవచ్చన్నారు. రెండు నెలల తరువాత బహిర్భూమికి బయటికి వెళ్లే వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అధికారులు ఉదయం ఆరు గంటలకే గ్రామాల్లో ఉండాలని, రోజువారిగా మానిటరింగ్ చేయాలన్నారు. అనంతరం పలు సమస్యలపై ప్రజలు కలెక్టర్‌కు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి ఎంపీపీ రవీందర్‌రావు, జెడ్పీటీసీ జగన్మోహన్‌రెడ్డి, తహసీల్దార్ మర్కాల రజిని, ఎంపీడీవో శంకరి, స్పెషలాఫీసర్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.


చెన్నారావుపేట: సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆమ్రపాలి కాట

భూములను పరిశీలించిన జేసీ

నెక్కొండ : మండలంలోని దీక్షకుంట గ్రామంలోని వ్యవసాయ భూములను జాయింట్ కలెక్టర్ హరిత శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. దళితులకు మూడెకరాల భూపంపిణీ కోసం ప్రభుత్వానికి భూములు అమ్మడానికి గ్రామానికి చెందిన కొందరు రైతులు దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం జేసీ రెవెన్యూ అధికారులతో కలిసి రైతులు దరఖాస్తు చేసుకున్న భూములు, సర్వే నంబర్లను పరిశీలించారు. భూ రికార్డులు సరిగ్గాలేని లేవని గుర్తించిన జేసీ భూములు , రికార్డులను మళ్లీ పరిశీలించి సరైన నివేదికను అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేశ్, తహసీల్దార్ విశ్వనారాయణ, ఆర్‌ఐ భాస్కర్‌రెడ్డి, వీఆర్వోలు రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.


దీక్షకుంటలో భూములను పరిశీలిస్తున్న జేసీ హరిత

నేడు జెడ్పీ సర్వసభ్య సమావేశం

సుబేదారి, జనవరి05: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించనున్నారు. ఈ మేరకు సీఈవో విజయగోపాల్ ఒక ప్రకటనలో శుక్రవారం వెల్లడించారు. నేటి ఉదయం 11 గంటలకు జెడ్పీ హాల్‌లో సమావేశం ప్రారంభమవుతుందని, సభ్యులు సకాలంలో హాజరుకావాలని ఆయన సూచించారు. సమావేశానికి డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎం పీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఆయాశాఖల ఉన్న తా ధికారులు, జెడ్పీటీసీలు హాజరుకానున్నారని వివరించారు.